


# సన్యాసరావు - స్మశానవైరాగ్యం

తల్లాప్రగడ గోపాలకృష్ణ

గళ్ళషర్టు, తెల్లపేంటు వేసుకొని జేబులో పైలట్ పెన్ను, కుడిచేతికి 'ఏకో' వి, ఎడమచేతికి అరకాసు ఉంగరం పెట్టు ఒక తరం నాగేశ్వరరావు పోజ్‌లో న్నాడు సన్యాసరావు, కిష్టయ్య కిళ్ళీ దగ్గర.

ఆరోజు డైలీ న్యూస్‌పేపరు ఇంకా రాలేదు...

'ఇది ఆరవసారి తను బి. ఏ. ఎక్జామినేషన్సుకు వెళ్లడం. అప్పుడే రెండు రెస్యుల్ట్సు చూశాడు. గజనీ మహ్మద్‌లా ఇంకా ఓపిక లేదు. ప్రతిపేపరుకు కనీసం [illegible] రాసాడు. కనీసం పాసవుతానేమోనని ఆశ, నమ్మకం. ఏమైనా సరే, దిస్ ఈజ్ ది లాస్ట్ అండ్ ఫైనల్ అటెంప్ట్. పోతే, ఎవరికీ మొహం చూపించ కూడదు. సన్యాసరావు ఆలోచిస్తూండగా పేపరు కుర్రాడు 'పేపరుసార్! రిజల్ట్సు వచ్చాయి' అన్నాడు. పానకంలో పుడకలా.

సన్యాసరావు ఉలిక్కిపడి, వాడిమీదపడి, చటుక్కున పేపరు లాక్కుని, చిల్లరడబ్బు లిచ్చి, టపాటపా పేజీలు తిప్పాడు. తననెంబరు కోసం వెతికాడు. కళ్ళు మసకగా ఉన్నాయి. సన్యాసరావు కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నాడు. మళ్ళీ చూశాడు. నంబరు కనిపించటంలేదు. కనబడంలేదు. కాదు, అసలు లేదు. సన్యాసరావుకు నమ్మకం కుదరలేదు. ఇంకో పేపరు కొన్నాడు. నసేమిరా కనిపించనంది. మనవాడికి మతిపోయింది. 'ఇప్పుడేం చెయ్యటం తను. ఇంటా, బయటా ఈసారి ష్యూర్' అని చెప్పాడే! ఇప్పుడీ ఏడుపు ముఖం ఎలా చూపించటం? ఇల్లువిడ్చి, ఊరువిడ్చి ఎక్కడికయినాపోతే? బాగానే ఉంది ఐడియా. మంచి పోజులోఉన్న ఫోటో ఒకటి టేబిల్‌మీద (కనిపించేలా) పెట్టిపోతేసరి. పేపర్లో పడుతుంది. తర్వాత రెండుమూడుసార్లు రేడియోలోకూడా చెబుతారు. కానీ ... ఒక్కచిక్కుందే? మనం బయటకుపోతే కూడుపెట్టే నాథుడెవడు? ఇదీ ఒక సమస్యే. ఛ! వెధవది బ్రతికుంటే అన్నీసమస్యలే. చస్తే సుఖం. యస్! చస్తే సుఖం. అప్పుడు అమ్మాయిలందరూ, 'అయ్యో! ఎంత అందగాడు మిస్టర్‌రావ్!' అని, తెల్సినవాళ్లు 'అయ్యయ్యో! ఎంత మంచివాడు పిచ్చిసన్యాసి' అని తోక్ కామెంట్సు, యస్, ఈ వేళ అందర్కీ 'గుడ్‌బై' చెప్పేసి, ఈ వేళ చచ్చిపోవాలి' సన్యాసిరావు తీర్మానించుకున్నాడు.

పేపరుమడ్చి, చేత్తోపట్టుకొని, సైకిల్ 'లాక్' తీసాడు. వెనుక చక్రంలో గాలిపోయింది. వెధవది, పరీక్షపోయి, జీవితం పోతూఉంటే, ఆఫ్టరాల్ గాలి ఒక లెఖ్ఖా సన్యాసిరావు సైకిల్ నడిపించుకొని సత్తిరాజు సైకిల్‌షాపు దగ్గరకు వెళ్లాడు.

చక్రంలో గాలి కొట్టించుకొని, 'సత్తిరాజూ! ఇదే ఆఖరిసారి, నీకునాకు ఋణం తీరిపోయింది. సైకిల్‌షాపు, అదీ (?) బాగా చూస్కో' అన్నాడు.

'ఆడేమికుంది?' అన్నాడు సత్యరాజా విస్మయపోయి.

'అది అంతే' అన్నాడు బొంగురుపోయిన గొంతుకతో అని సైకిలెక్కాడు.

ఇంట్లో అమ్మ, నాన్న అన్నయ్య ఎవ్వరు పరీక్ష ఏమయిందని అడగలేదు. సన్యాసిరావు చెప్పనూలేదు. అది వారికి అలవాటయి పోయింది. సుష్టుగా భోజనంచేసి, బెస్టుగా నిద్రపోయి సాయంత్రం లేచాడు. టైమ్ చూస్తే నాల్గుఅయింది. 'ఇంకా అరగంట టైముంది. అంటే, తన జీవితకాలం అరగంట అన్నమాట. సన్యాసరావుకి కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి, తనమీద తనకే జాలివేసింది. కాని, ఆత్మారామ్(?) గట్టిగా కసురుకున్నాడు.

'ఒరేయ్, పిచ్చిసన్నాసీ! నువ్వు బ్రతికుండి చేసేదేముందిరా? నువ్వు లేకపోతే దేశానికి నష్టం లేదు. పైపెచ్చు ఉపయోగాలు: కొన్ని [illegible] జనాభాలో [illegible] బి. ఏ. కాదు. యమ్. ఏ. పాస్ కాదు పి. హెచ్. డి. అవుదువుగాని, పదేనా? లే. నా చిట్టితండ్రివి కదూ. క్విక్ టైమ్ అవుతోంది' అని.

లేచి ముఖం కడుక్కునివచ్చాడు. బీరువాలోంచి క్రొత్తది, ఇంకా తొడగనిది టెర్లిన్ జత వెక్కిరించినట్లుంది సన్యాసరావుకి.

'చచ్చేవాణ్ణి ఎలాగా చస్తున్నాను ఈ టెర్లిన్ జత ఒకసారి వేసుకొని, ఎలాఉందో చూసుకోవాలి! తర్వాత ఎల్లాగా వేసుకోడానికి ఉండదు! సన్యాసరావు టెర్లిన్ జత వేసుకొని, తల దువ్వుకొని, పౌడర్ రాసుకొని బూట్సు వేసుకొని ఒక్కసారి అద్దం ముందు నుంచున్నాడు. 'అబ్బ! ఎంత అందగాడు తను!'

టైమ్ చూసాడు. నాల్గుంబావు. గబగబా రూంలోంచి బయటకు వచ్చాడు. అమ్మ నాన్న, అన్నయ్య అతణ్ణి [illegible] ఆశ్చర్యంగా చూస్తూఉంటే, హీరో నాగేశ్వరరావులా బూట్సు టకటక చప్పుడు చేస్తూ బయటకు వచ్చాడు.

రైలు పట్టాలమీద నడక సాగించాడు. సుమారుగా స్టేషన్‌కు నాల్గు ఫర్లాంగులు దూరంవచ్చాడు. పట్టాలమీద చెట్లనీడ పడుతున్నచోట నుంచున్నాడు. 'ఈచోటు బాగుంది. ఇక్కడైతే ఎవ్వరూ చూడరు. పగలే చచ్చిపోవడం మూలంగా ఊరంతా గుప్పుమంటుంది: సన్యాసరావు కర్చీఫ్ తీసుకొని క్రింద వేసుకొని దానిమీద చతికిలబడ్డాడు. టైమ్‌చూస్తే నాల్గు ఇరవై అయిదు.

'ఇంకొక అయిదు నిముషాల్లో ట్రైన్ రావొచ్చు. అనవసరంగా పదహారు రుపాయల పెన్ను, రెండువందల రూపాయల వాచి, యనభై రూపాయల ఉంగరం (క్షమించాలి,


వినోదాట్రేడర్సు. (Regd). తణుకు (A.P)

గెలవండి Rs. 30,000

ఆలీకరెక్టు Rs. 25,000
1.2. తప్పులకు Rs. 5,000

(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటీ) సాహిత్య పోటీ నెం. 10

ముగింపు తేదీ 21-4-71. క్లోజింగ్ తేదీ / రిజల్ట్ 30-4-71 [ఆంధ్రపత్రిక, జ్యోతి డైలీలలో]

ఎంట్రీ రుసుము రు. 1/- 6 ఎంట్రీలు రు. 5/- 12 ఎంట్రీలు రు. 9/-

ఆధారములు: 1] — రాజ్యం కావాలి [రాము / ప్రజా]
2] — దేముడని కొందరాయనను అనుసరించారు. [రామచంద్రుడు / శ్రీకృష్ణుడు]
3] ఏ ధర్మాలలో నేను పుట్టి పెరిగానో వాటిననుసరించడమే నా — [విధి / కర్తవ్యం]
4] స్త్రీ పురుషుల స్నేహానికి లోకమిచ్చిన పర్యాయపదం —. [నింద / కళంకం]
5] అదృష్టం, అనుభవం, ఈ రెండు మాటలమీద నాకు నమ్మకం — [వుంది / లేదు]
6] ప్రతిష్ఠ, కావాలని కోరుకోవడం — కొనుక్కొని తెచ్చుకోవడం లాంటిదే! [కష్టాన్ని / ఇబ్బందుల్ని]
7] లోకం — కాదు. [వాస్తవం / తాత్వికమైనది]
8] — అంతమైతే తరువాత ఏమి ఉంటుంది? [జగమే / భగవంతుడే]
9] — స్త్రీలు, పురుషులు స్వేచ్ఛగా కలిసి మెలిసి తిరుగుతారు. [విదేశాల్లో / పడమటి దేశాల్లో]
10] — పోయాక బ్రతికేం బ్రతుక్కేం? [పరువు / ప్రతిష్ఠ]
11] ప్రేమనేది ఒక — వస్తువు. [అమూల్యమైన / విలువైన]
12] తన దర్శ — కావాలని ఏ స్త్రీకి ఉండదు! [అదృష్టవంతుడు / ధనవంతుడు]
13] జీవితం మనిషిని శృంఖలాబద్ధుణ్ణి చేసి, — చేస్తుంది [బానిసను / బందీని]
14] స్త్రీ అన తరువాత ఎంత — కావాలి? [అణకువ / వినయం]

నిబంధనలు: 1. తెల్లకాగితముపై వరుసల్లో వాని M.O. రశీదు లేదా క్రాసుచేయని I.P.O.గాని జతపర్చి పంపవలెను. 2. ఒకరు ఎన్నిఎంట్రీలైనా పంపవచ్చును. అందరికంటె ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు. 750/— బహుమతి ఇవ్వబడును. 3. ఒకరికంటె ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తం సమానముగా పంచబడును. 4. మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయం. వివాదాలు తణుకు కోర్టులో పరిష్కరింపబడును. 5. వరుసల(త)వాడిన పదమే సరియైనది. 6. ఆక్షేపణ ఉన్నచో ఫలితములు పడిన 10రోజులలో రు10/-లు పంపుతూ మాకు తెలియపరచాలి. ఆక్షేపణలు నిజముకానిచో రు. 10 కోల్పోవుదురు. 7. ముగింపు తేది నాడు కూడా ఎక్స్‌ప్రెస్ డెలివరీలో ఎంట్రీలు పంపవచ్చును. 8. విజేతల లిస్టు, తదుపరి ఎంట్రీ ఫారాలకు తమ అడ్రసు వ్రాసిన పోస్టులు కవరు జతపర్చి పంపవలెను. 9. మీ ఎంట్రీల్ని మనియార్డర్లు క్రింది అడ్రసుకు పంపండి.

వినోదా ట్రేడర్సు, (గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 51), తణుకు, ప॥ గో॥

# సన్యాసరావు...

టెర్లిన్‌బుశ్‌షర్ట్ బొట్టుగురించి ఆలోచించ లేదు) ఎందుకు పాడవటం, ఇవితీసి పట్టాల ప్రక్కనపెట్టితే, ఏ బీదవాడైనా తీసుకుంటాడు, ఆలోచించి సన్యాసరావు సామాన్లన్నీ జేబురుమాల్లో కడుతూ టైమ్ చూసాడు నాల్గున్నర...'

బహుశ, ట్రైన్ వచ్చేస్తూ ఉంటుంది. సన్యాసరావు గుండె దడదడ లాడుతోంది. కళ్ళు మూసుకొని పట్టాల కడ్డంగా పడుకున్నాడు. దైవప్రార్థనలు మొదలుపెట్టాడు చిన్నప్పుడు గుర్నాథం మేష్టారు నేర్పిన క్రింతిన్న పద్యాలన్నీ చదివాడు, ట్రైన్‌మాట జ్ఞాపకంవచ్చి జేబురుమాలు విప్పి టైమ్ చూసాడు. ఎక్జాక్ట్లీఫైవ్...

ఏమిటి? ఈ వేళ, ట్రైన్ ఇంత ఆలస్యం అయ్యింది. తనది అదేం జాతకమో! అనుకున్నపని ఎప్పుడు జరుగదు. అందులో ఈ రైళ్లను నమ్ముకోవటం అంత బుద్ధి తక్కువపని మరోటిలేదు. రైల్వే డిపార్ట్మెంటుమీద కొండంతకోపం వచ్చింది. సన్యాసరావుకి. గబగబా జేబురుమాలుమూట అందుకుని దానిలోని సామాన్లు వాటివాటి స్థానాలో అమర్చి, రైలుస్టేషన్‌కేసి నడక సాగించాడు. స్టేషన్‌కివెళ్తే నాల్గు గంటలు లేటని తెల్సింది.

సన్యాసరావుకి ఏం చెయ్యాలో పాలు పోలేదు. ఆలోచిస్తూండగా సిగరెట్‌మీదకు మనస్సు పోయింది. 'ఊప్! ఆఖరిసారిగా ఒక్కసారి సిగరెట్‌కాల్చి ప్రశాంతంగా చావచ్చు. తర్వాత ఎల్లాగ కాల్చడాన్కి ఉండదు.' అనుకున్నాడు.

కిళ్ళీకొట్టు దగ్గరకు వెళ్ళి, ఒక గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ కొని, నిప్పంటించాడు. గట్టిగా ఒక దమ్ములాగి, దగ్గర్లో గోడమీద ఉన్న సినిమా పోష్టర్‌మీదకి చిరునవ్వుతో చూపును పోనిచ్చాడు చిదానందస్వామిలా. 'మీ అభిమాన నటుడు పద్మశ్రీ...నటించిన చిత్రం. డెయిలీ త్రీ షోస్, సీ టుడే' అని ఉంది.

'వెధవ పిక్చర్లు, వీళ్ళూనూ. ఏదో ఒకటి డబ్బు దోచుకోడాన్కి' చచ్చేముందైనా గ్రహించినందుకు సంతోషించాడు సన్యాసరావు.

'ఇలా స్టేషన్ దగ్గర నుంచుంటే తెలిసినవాళ్ల కెవరికేనా అనుమానం రావచ్చు. మరి ఎలా ?'

సన్యాసరావు ఆలోచించాడు:

'పోనీ, ఆఖరిసారిగా సినిమా చూసి చస్తే యేం ? ఏదో ఒకటి కాలక్షేపాన్కి' సరి పెట్టుకున్నాడు.

ఖాళీగా రిక్షా పోతూంటే కేకేసి థియేటర్ పేరు చెప్పాడు. థియేటర్ రాగానే రిక్షా దిగి ఒక రూపాయి చేతిలోపెట్టి పంపించాడు. బాల్కనీ టికెట్ తీసుకుని సీట్‌లో కూర్చున్నాడు.

ముందు సీట్లో ఒక అమ్మాయి కూర్చుని ఉంది. ఒక జడ వేసుకుని మడచి కట్టుకుంది. చెవులకు రింగులు, మెడలో ఒంటిపేట గొలుసు వేసుకుంది. ఆఫ్ స్లీవ్‌లెస్ జాకెట్. పువ్వుల చీర కట్టుకుంది. ప్రక్క సీట్లో ఆ అమ్మాయి తమ్ముడు కాబోలు కూర్చున్నాడు. సన్యాసరావు పిక్చర్ చూడ్డం లేదు. ఆ అమ్మాయినే చూస్తున్నాడు. ఇన్‌టెర్‌వెల్‌లో లైట్లు వెలిగాయి. ఆ అమ్మాయి ప్రక్కనున్న కుర్రాణ్ణి తీసుకుని బయటకు వెళ్లింది. అప్పుడు చూసాడు సన్యాసరావు ఆమె ముఖం.

పెద్దపెట్టున ఆశ్చర్యపోయాడు.

'వాట్! నా ఎదురుగా కూర్చున్న అమ్మాయి, మా ఇంటి ఎదురుగా ఉన్న ప్రొఫెసర్‌గారిఅమ్మాయిసుగుణ. నాకెలక్కి? ఏమైనాసరే మాట్లాడాలి' అనుకున్నాడు.

సుగుణ వచ్చింది. యథాప్రకారం సీట్లో కూర్చుంటూ సన్యాసరావుకేసి చూసింది. సన్యాసరావు చిరునవ్వు విసిరాడు. సుగుణ కూడా నవ్వింది.

సన్యాసరావుకి సంభాషణ ఎలా ప్రారంభించాలో తెలియులేదు.

'పిక్చర్‌కి వచ్చారా?' అన్నాడు.

'ఔనండి, నేనూ, మా తమ్ముడు.'

నవ్వింది సుగుణ. నవ్వినప్పుడు పలువరస తళుక్‌మంది.

'పి. యు. సి.లో క్లాస్ వచ్చిందా' ఏం అడగాలో తెలియక టాపిక్ చదువుమీదకు పోనిచ్చాడు దురదృష్టవశాత్తూ.

'ఏదోలెండి. సెకండ్‌క్లాస్.'

'నెక్స్ట్ ఏం చదువుతారు?'

'బి. యే. నండి.'

'దట్స్ గుడ్.'

'మీ రిజల్ట్ ఏమయింది?' నవ్వుతూ అడిగింది.

'మామూలేనండి' అన్నాడు ముక్తసరిగా.

'పోనీలెండి. నెక్స్ట్‌టైమ్ బాగా చదవండి' అంది సానుభూతిగా.


ఇంతలో పిక్చర్ బిగిన్ అయింది. ఇద్దరూ మాట్లాడకుండా కూర్చున్నారు.

పిక్చర్ అయిన తర్వాత రెండు రిక్షాలు మాట్లాడబోయాడు సన్యాసరావు.

'వద్దండి. ఎందుకు డబ్బు దండగ. ఇద్దరం ఒకచోటకేగా. ఒకే రిక్షాలో పోదాం మీ కభ్యంతరం లేకపోతే' అంది చనువుగా.

సన్యాసరావు పెద్దగా సంతోషించాడు. తన అదృష్టానికి మురిసిపోయాడు. సుగుణ తమ్ముడు నిద్రపోవటం మరీ మంచిదయ్యింది.

దార్లో అనేక విషయాలు మాట్లాడుకున్నారు. (అవన్నీ ఇక్కడ రాస్తే సన్యాసరావు కోప్పడవచ్చు. మంచి మర్యాద లేదా




ఏమిటో మేకప్-నో పిండా కూడు!
ఇతనే చిత్రంలో హీరోనయ్యా!

ఓం । ఆం । వత్ ।



# సుఖ జీవిత సేవ

"సిద్ధవైద్యమహిమ"

సిద్ధుం సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

## 'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.


1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3-00

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

## కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)




# సన్యాసరావు...

అని.) క్లుప్తంగా చెబుతాను. సన్యాసరావ్ తాను సుగుణను ప్రేమిస్తున్నాను అన్నాడు. సుగుణ తానుకూడ అంతేనంది. వామింటికి నాలు ఇళ్ళముందు రిక్షాదిగి, సుగుణకు 'గుడ్‌నైట్' చెప్పి, నెమ్మదిగా ఇల్లు చేరుకొని, అల్లాగే మంచంమీద వాలిపోయాడు. (మనలోమాట—మరి చావుమాటేమిటి?)

* * *

'ఒరేయ్, సన్యాసీ! ఏమిట్రా ఆ మొద్దునిద్ర. తొమ్మిది అయింది. నీ పరీక్ష రిజల్ట్స్ వచ్చాయి చూడు' అన్నాడు అన్నయ్య పేపరు చేత్తో పట్టుకొని.

సన్యాసరావు ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. తన ఒంటిమీద పంచె, బనీను తప్పితే, టెర్లిన్ జత, కాలికి బూట్సు ఏమీ లేవు. అంటే...అంటే అంతా కలన్న మాట. కలయినందుకు రిజల్ట్స్ విషయంలో సంతోషించాలో సుగుణ విషయంలో ఏడ్వాలో సన్యాసరావుకు అర్థం కాలేదు.

'ఒరేయ్, మొద్దు! నెంబరెంత ?' అన్నయ్య అరిచాడు.

సన్యాసరావుకు పూర్తిగా మెలుకువ వచ్చింది.

నెంబరు చెప్పాడు.

'సాధించావురా. ఇప్పుడు నీ పేరు సన్యాసరావు బి.ఏ.' అన్నయ్య నవ్వుతూ అన్నాడు.

ఒక్కసారి మంచంమీదనుంచి ఉరికి, పేపరు లాక్కుని చూసాడు.

'థాంక్యూ బ్రదర్!' అన్నాడు.

అప్పుడే ఇల్లు, ఎదురిల్లు ప్రాకిపోయింది సన్యాసరావు విజయం.

త్వరగా ముఖం కడుక్కుని, గదిలో కిటికీదగ్గర నుంచుని కాఫీ త్రాగుతూ రాత్రి వచ్చిన స్మశాన వైరాగ్యంలాంటి కల గురించి ఆలోచిస్తున్నాడు సన్యాసరావు.

ఎదురింటి సుగుణ కాలేజీకివెళ్తూ సన్యాసరావును చూసి 'కంగ్రాట్యులేషన్స్' అన్నట్టుగా నవ్వింది.

'థాంక్యూ' అన్నట్టుగా నవ్వాడు సన్యాసరావు బి.ఏ. ●